# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం..




**-రైతులు యూరియా వినియోగాన్ని తగ్గించాలి...**

**ఇల్లంతకుంట మే 14 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో రైతులకు మేలైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు,వానకాలం సాగుకు రైతులనుసమాయత్తం చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం,బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల జిల్లెల్ల ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ వారితో కలిసి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని బుధవారం రోజున పెద్దలింగాపూర్ గ్రామంలో రైతు వేదికలో ఘనంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల,జిల్లెల్ల వారు మాట్లాడుతూ,ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు.ముఖ్య అతిధిగా వచ్చిన జిల్లా ఉద్యాన శాఖ అధికారి లత మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు యాజమాన్య పద్ధతులు,కూరగాయలు పూల సాగు సబ్సిడీ వివరాలు గురించి వివరించడం జరిగింది.రైతులందరూ యూరియా వాడకాన్ని తగ్గించి మరియు సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులను వాడి అధిక దిగుబడులు పొందాలని సూచించారు.రాబోవు నెల రోజుల పాటు జిల్లాలో వివిధ గ్రామాలలో జరిగే ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు.వ్యవసాయ కళాశాల వారునేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి,మట్టి పరీక్షలు,ప్రయోజనాలు గురించి వివరించడం జరిగింది.పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయాన్ని పొందండి,చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలపై శాస్త్రవేత్తలు,అధికారులు రైతులకు తెలిపారు.తదుపరి రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు తెలియజేశారు.అనంతరం పైన తెలిపిన అంశాలను పాటిస్తామని రైతులందరూ అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఉద్యాన అధికారిని లత,బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల,జిల్లెల్ల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్.పి.మాధవి,డాక్టర్.టీ.అరుణ్ బాబు,మండల వ్యవసాయ అధికారి శ్రీ.సురేష్,ఉద్యాన శాఖ అధికారి గోవర్ధన్,వ్యవసాయ విస్తరణ అధికారులు జ్యోతి,వి.అర్చన,రవళి,కె.అర్చన,లలిత,గంగ,అభిషేక్ మరియు ఉత్తమ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్..



**ఇల్లంతకుంట మే 14 (మనవార్త ప్రతినిధి బొంగోని రాజు):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన శ్రావనపెల్లి లక్ష్మణ్ గత నాలుగు రోజులుగా క్రితం అనారోగ్యంతో మరణించిగ బుధవారం రోజున మాజీ సర్పంచ్ గొడిశేల జితేందర్ గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యం బస్తా 5 లీటర్ల నూనె అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గన్నేరం నర్సయ్య,అంబేడ్కర్ సంఘం సభ్యులు బట్టు అనిల్,చిట్యాల సంజిత్,శనిగరం అనిల్,శ్రావణపెల్లి జాన్,గొడిశేల రజినీకాంత్,బంగారి రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ గోశాలలో గోవులను పరిశీలించిన పశువైద్యాధికారులు..



**ఇల్లంతకుంట మే 14 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీకృష్ణ గోశాలలో బుధవారం రోజున పశువైద్యాధికారులు పరిశీలించారు.గోశాలలో వివరాలు సేకరించి గోవులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ గోశాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అయ్యన్న గారి హరికృష్ణ రెడ్డి,పశువైద్యాధికారిని లు డాక్టర్లు ఇంద్రజ,,చంద్రిక,లైవ్ స్టాక్ అసిస్టెంట్ వెన్నెల,గోపాలమిత్ర రాజయ్య,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతి వివాహానికి బి.టి.ఆర్ ఫౌండేషన్ టేకు మంచాల వితరణ..



**-బి.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థావకులు బెంద్రం తిరుపతిరెడ్డి..**

**ఇల్లంతకుంట మే 14 (మనవార్త ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండలంలోని దాచారం గ్రామానికి చెందిన కరికవేణి మల్లవ్వ-భూమయ్య కూతురు అఖిల-ఆదర్శ్ వివాహానికి బుధవారం రోజున 10వేల రూపాయల విలువగల టేకు మంచాలను బిటిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి అందజేశారు.ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబాలకు ఎల్లప్పుడూ సహాయకారిగా ముందుంటానని తెలిపారు.ఈ సహాయ సేవా శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవా ప్రతినిధులు,నాయకులు [illegible] పరశురాములు,కోడిముంజ రాజేశం,కోడిముంజ నరేష్,కందుకూరి వెంకటేష్,పొన్నం పరుశరాములు,దుర్మట్ల స్వామి,పొన్నంపరంధాములు,చిలుకపెల్లి ప్రశాంత్,రెగుల నర్సవ్వ తదితరులు నూతన వధువును ఆశీర్వదించినారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అంజన్నస్వాములు



**గజ్వేల్ మే 14 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామానికి చెందిన అంజన్న స్వాములు కొత్తపల్లి బాల్ రాజు గౌడ్, ఆకుల ప్రభాకర్,చాడ కర్ణాకర్ రేడ్డి, అనంతోజి నగేష్ చారి ,తోటా సాయి కిషోర్,చాడ నరేందర్ రెడ్డి పాల్గొన్నారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు భద్రకాళీ ఆలయాన్ని దక్షిణ భారతదేశపు స్వర్ణ దేవాలయం అంటారు. ఈ ఆలయం సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాల్లో బంగారు వర్ణంలో మెరిసిపోతుంది. వరంగల్, హనుమకొండ రహదారిలో కొండల మధ్య ఈ ఆలయం వుంది. ఈ అమ్మవారిని దర్శించుకుంటే కోరికలు తీరుతాయి వారు అన్నారు

# నిత్యవసర సరుకులకు ఆర్థిక సహాయం...



**ఇల్లంతకుంట మే 14 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండలంలోని చిక్కుడువాని పల్లె గ్రామంలో మంగళవారం రోజున సాయంత్రం వీచిన ఈదురు గాలులతో చింతమడక లచ్చవ్వ శంకరయ్య ఇంటి పైకప్పు రేకులు లేచిపోవడం వలన ఇంట్లో ఉన్న నిత్యవసర సరుకులు తడిచిపోవడం తీవ్ర నష్టం జరిగింది. అదే గ్రామానికి చెందిన చింతమడక కళ్యాణ్ బుధవారం రోజున ఆ నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులకు 5వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ రేక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన శంకరయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంకటి మొండయ్య,చిక్కుడు కనకయ్య,బోయిని కనకయ్య,లాల మల్లయ్య,కంకటి లింగయ్య,కంకటి తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో త్వరలో సాండ్ ట్యాక్స్ అమలు..



**-ట్రాక్టర్ యజమానులు పూర్తి వివరాలు కలెక్టరేట్లో నమోదు చేసుకోవాలి...**

**-వారం రోజుల్లోగా దరఖాస్తులు అందజేయాలి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**

**వేములవాడ , మే 14 (మన వార్త ప్రతినిధి నందు రావు)** జిల్లాలో త్వరలో సాండ్ ట్యాక్స్ ద్వారా ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇసుక రవాణా పూర్తిగా త్వరలో ఆన్లైన్ చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలోని ట్రాక్టర్ అందరు యజమానులు, బాధ్యులు తమ వాహనాల లైసెన్స్, ఇతర అన్ని పత్రాలు, డ్రైవర్ వివరాలు డ్రైవింగ్ లైసెన్సు తదితర పత్రాలు.. అలాగే జిల్లా కలెక్టర్ పేరిట రూ. 10 వేల డీడీ తీయాలని తెలిపారు. ఆయా వివరాలు, పత్రాలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సీ సెక్షన్ సూపరింటెండెంట్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. వాహన యజమానులు, బాధ్యులు ఈ వివరాలన్నీ వారం రోజుల్లోగా అందజేయాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో అనుమతి పొందిన సాండ్ రీచ్ ల నుంచి మాత్రమే ఇసుక రవాణా చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి..



**-ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేయాలి..**

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఇందిరమ్మ ఇండ్ల పనులు, రెవెన్యూ సదస్సుల పరిశీలన..**

**వేములవాడ , మే 14 (మన వార్త ప్రతినిధి నందు రావు)** భూ భారతి కింద నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. భూ భారతి కింద రెవెన్యూ సదస్సుల్లో భాగంగా రుద్రంగి మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేయగా, ఆయా గ్రామాల్లో సదస్సులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా రుద్రంగి మండల పరిధిలోని దెగావత్ తండాలో రెవెన్యూ సదస్సులు చేపట్టగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. అనంతరం ప్రజల భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం తీసుకువచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరితగతిన పనులు పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. రుద్రంగి మండలంలోని గైదిగుట్ట తండాలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ గ్రామం పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక కాగా, 44 ఇండ్లు మంజూరయ్యాయి. 23 ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరితగతిన పనులు పూర్తి చేసుకుని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వస్తున్న ఆర్థిక సహాయాన్ని పొందాలని పేర్కొన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో నటరాజ్, ఎంపీఓ సుధాకర్, రెవెన్యూ అధికారులు షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# 108 బంగారు పుష్పాలతో అష్టదళ పాదపద్మార్చన..



**-స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సం..**

**-స్వర్ణగిరి వెంకన్నకు ఘనంగా తోమాల సేవ..**

**-గోవిందా నామాల నడుమ శ్రీనివాసుడి తీరు వీధి ఉత్సవం..**

**-స్వర్ణగిరీశున్ని చూసి తరించిన భక్తులు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 14 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో బుధవారం రోజు ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు దంపతులు తెలిపారు. బుధవారం రోజు సందర్భంగా స్వామివారి పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో స్వామి వారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని చూసి ఆహా ఏమి ఈ భాగ్యము శ్రీనివాసుడి నిత్య కళ్యాణ మహోత్సవం చూసిన కనులు పండుగ చూడని కనులు దండగ అంటూ కొనియాడారు. స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 4200 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివగా భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశు లైనారు.బుధవారం రోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు చెరవాణి ద్వారా తెలిపారు.

# మార్కండేయ స్వామి విగ్రహా ప్రతిష్టా మహోత్సవం



**గజ్వేల్ మే 14 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

**సిద్దిపేట జిల్లా :** ములుగు మండలం మామిడ్యాల ఆర్అండ్ఆర్ కాలనీలో మూడు రోజులుగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ విగ్రహ ప్రతిష్టా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఈరోజు వేదపండితుల సమక్షంలో హెూమం, ఘుజస్తంభా పూజ, శ్రీ కామాక్షి సనాథ ఏకామ్రనాథ సహిత మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం శిఖర ప్రతిష్టాపన పూజలు ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, విగ్రహ దాత, నిర్వహకులు మాట్లాడుతూ మార్కండేయ స్వామి దయతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో సస్యశ్యామలం కావాలని ప్రజలందరూ దేవుని దయతో క్షేమంగా ఉండాలని వారు కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు తిగుల్ల సనాతన సారధి, పద్మశాలి సంఘ అధ్యక్షుడు గాజులు పెంటయ్య, ఉపాధ్యక్షుడు బల్ల నర్సింలు, విగ్రహాల దాత పచ్చిమడ్ల నాగరాణి - శ్రీనివాస్ గౌడ్, ధ్వజ స్తంభం దాత సబ్బని తిరుపతి, ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మళ శ్రీనివాస్, కోడూరి భూపాల్ రెడ్డి, పద్మశాలి సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు, చిన్నారులను తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**-చిన్న శంకరంపేట...**
**మే 14 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామం చెందిన కమ్మరి స్రవంతి అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందడం జరిగింది, ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోవడంతో ఆమెకు ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ సహకారంతో మంజూరి అయిన 32 వేల రూపాయల చెక్కును కాంగ్రెస్ నాయకులు అందజేశారు, ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం లాగా పని చేస్తుందని ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్రవంతికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి డబ్బులు ఇప్పించేందుకు కృషి చేసిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ కు ఈ సందర్భంగా స్రవంతి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు రాజ్ కుమార్ గౌడ్, మైనార్టీ నాయకులు అక్బర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగి విట్టల్ తదితరులు పాల్గొన్నారు

## స్నేహితుని కుటుంబానికి చేయూత...



**శంకరపట్నం:మే14(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
స్నేహితుని కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు చేయూతనందించారు.బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన వేముల శ్రీనివాస్ తల్లి చంద్రబాగ ఇటీవల అనారోగ్యంతో మరణించింది.నిరుపేద కుటుంబం కావడంతో (2004-05)లో పదవ తరగతి చదువుకున్న తోటి విద్యార్థులు రూ.11 వేల ఆర్థిక సహాయం చేసి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.భవిష్యత్తులో తమతో చదువుకున్న పూర్వ విద్యార్థులకు ఎలాంటి సహాయం అవసరమున్నా చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రెడ్డవేణ వెంకటేష్,ఎండి సద్దాం,నేరెళ్ల సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## వరదరాజ స్వామి దేవాలయానికి విరాళం అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్



**గజ్వేల్ మే 14 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం వరదరాజ పురంలో బుదవారం శ్రీ వరదరాజ స్వామిని దర్శించుకున్న మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ ఆలయ నిర్మాణానికి 10,000 విరాళం అందజేశారు అనంతరం పుష్ప రథోత్సవం లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, తాజా మాజీ ఎంపీపీ పాండుగౌడ్, మాజీ జడ్పీటీసీ రామచంద్రం,మాజీ వైస్ ఎంపీపీ మంద బాల రెడ్డి, లక్కాకుల నరేష్, ఆలయ ట్రస్ట్ చైర్మన్ ప్రొద్దుటూరు బాలకృష్ణ,తుమ్మ కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కుప్పలకు ఢీకొని ఒక్కరు మృతి ఇంకొక్కరికి తీవ్రగాయాలు



**గంభీరావుపేట మే 14 మన వార్త ప్రతినిధి**
గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామ సమీపాన బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మల్లారెడ్డిపేటకు చెందిన ఖలీల్ (45) మృతి చెందగా, అదే గ్రామానికి చెందిన శేఖర్ తీవ్ర గాయాల పాలయ్యాడు. మల్లారెడ్డిపేట నుండి లింగన్నపేట వెళ్లి స్పెండర్ ప్లస్ బైకుపై తిరిగి మల్లారెడ్డిపేటకు వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. రోడ్డుపై దాన్యం కుప్పలకు ఢీకొట్టడంతో ఖలీల్, శేఖర్ గాయపడ్డారు . 108 వాహనంలో ఆస్పత్రికి తీసుకెళ్తుండగా ఖలీల్ మృతి చెందాడు. శేఖర్ తీవ్ర గాయాలతో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధిత కుటుంబాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ప్రేమానందం తెలిపారు.

## ప్రపంచ సుందరీమణులకు స్వాగతం పలికిన వివేరా హోటల్ అధినేత సద్ది వెంకటరెడ్డి




**-వరంగల్ పర్యటనలో భాగంగా వివేరా హోటల్లో సందడి చేసిన సుందరీమణులు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 14 / మన వార్త జిల్లా ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలో భాగంగా మిస్ వరల్డ్-2025 బుధవారం రోజు వరంగల్ పర్యటనకు వెళ్తూ మార్గ మధ్యలో భువనగిరి బై పాస్ రోడ్డులో గల వివేర హోటల్ కన్వెన్షన్ కు ప్రపంచ అందాల భామలు మధ్యాహ్నం సమయంలో చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి తెలంగాణ రాష్ట్ర హోటల్ అసోసియేషన్ అధ్యక్షుడు హోటల్ వివేర అధినేత సద్ది వెంకట్ రెడ్డి , వివేర హోటల్ ఎండి రాఘవేంద్ర రెడ్డి , యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు ఉన్నతాధికారులు మరియు రెవెన్యూ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని రామప్ప దేవాలయ సందర్శనకు వెళ్తున్న ప్రపంచ సుందరీమణులు మార్గ మధ్య లో ఉన్న వివేర హోటల్ లో ప్రత్యేక బోజనాలు ఏర్పాటు చేశారు. మొదటి బ్యాచ్ లో 29 మంది అందాల భామలు హాజరైనట్లు మిగతావాళ్లు వస్తున్నట్లు తెలిపారు.

## జిల్లాలో త్వరలో సాండ్ ట్యాక్స్ అమలు



**గంభీరావుపేట మే 14 మన వార్తా ప్రతినిధి**
ట్రాక్టర్ యజమానులు పూర్తి వివరాలు కలెక్టరేట్లో నమోదు చేసుకోవాలివారం రోజుల్లోగా దరఖాస్తులు అందజేయాలికలెక్టర్ సందీప్ కుమార్ ఝూరాజన్న సిరిసిల్ల,జిల్లాలో త్వరలో సాండ్ ట్యాక్స్ ద్వారా ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇసుక రవాణా పూర్తిగా త్వరలో ఆన్లైన్ చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలోని ట్రాక్టర్ అందరు యజమానులు, బాధ్యులు తమ వాహనాల లైసెన్స్, ఇతర అన్ని పత్రాలు, డ్రైవర్ వివరాలు డ్రైవింగ్ లైసెన్సు తదితర పత్రాలు.. అలాగే జిల్లా కలెక్టర్ పేరిట రూ. 10 వేల డీడీ తీయాలని తెలిపారు. ఆయా వివరాలు, పత్రాలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సీ సెక్షన్ సూపరింటెండెంట్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. వాహన యజమానులు, బాధ్యులు ఈ వివరాలన్నీ వారం రోజుల్లోగా అందజేయాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో అనుమతి పొందిన సాండ్ రీచ్ ల నుంచి మాత్రమే ఇసుక రవాణా చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

## మున్సిపల్ కమిషనర్ను తక్షణం విధుల నుంచి సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఆత్మ కమిటి చైర్మన్ బత్తుల వీరయ్య




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 14(మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ ఇది ఎంతవరకు సమంజసమో కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు పలు అభివృద్ధి పనులలో భాగంగ ఒడ్డుగూడెంలో శంకుస్థాపన చేసి శిలా ఫలకం అప్పటి ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన దిమ్మ కు శిలా ఫలకాన్ని తొలిగించి, ఇప్పటి ప్రోటోకాల్ గ్రానైట్ రాయిని అతికించడం జరిగింది. ఇది కరెక్ట్ కాదు. వెంటనే టిఆర్ఎస్ పార్టీ శిలా ఫలకం ప్రోటోకాల్ రాయిని దానికి అతికించి మీరు కొత్త శంకుస్థాపన దిమ్మ కట్టుకోవాల్సిందిగా కోరుచున్నాము లేనిచో మా టిఆర్ఎస్ పార్టీ తరపున మీ మున్సిపల్ ఆఫీసు ముందు పెద్ద ఎత్తున ధర్నాకు దిగుతామని తెలియజేస్తున్నం కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య తెలిపారు

## ఐఎఫ్ డబ్ల్యూ జే జాతీయ అధ్యక్షులు కే. విక్రమ్ రావుకు ఘన నివాళి..



**జమ్మికుంట, మే 14( మన వార్త ప్రతినిధి):**
ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్( ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ అధ్యక్షులు కె.విక్రమ్ రావు మృతి జర్నలిస్టు ఉద్యమానికి తీరనిలోటని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల. యోహాన్, ఏ బూసి సంపత్ అన్నారు. బుధవారం రోజున జమ్మికుంట ఫెడరేషన్ కార్యాలయంలో టిడబ్ల్యూజేఎఫ్ హుజురాబాద్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విక్రమ్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తెలుగు వారైన విక్రమ్ రావు జర్నలిజంలో దాదాపు నలభై ఏళ్లుగా అనేక హోదాల్లో పని చేసి జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్నారని అన్నారు. ఆయన ఎప్పటికప్పుడు జాతీయ స్థాయిలో వర్కింగ్ జర్నలిస్టుల గొంతుకను బలంగా వినిపించారని తెలిపారు. సామాజిక అంశాలకు సంబంధించిన అనేక సమస్యలను ఆయన బహిర్గతం చేశారన్నారు. ఇంగ్లీష్, హిందీ అన్ని భాషలపై అపారమైన పట్టు కలిగిన కె. విక్రమ్ రావు దేశంలోని ప్రధాన మీడియా సంస్థల్లో పనిచేశారన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ నాయకుడుగా, అధ్యక్షుడుగా నలభై ఏళ్లు దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఉద్యమాన్ని విస్తరించి జర్నలిస్టులను జాగృతం చేశారని చెప్పారు. జర్నలిస్టు సమస్యలపై దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న విక్రమరావు మరణం జర్నలిస్టు ఉద్యమానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, భూపతి సంతోష్, జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డె రాజేంద్రప్రసాద్, కందుకూరు రాజు, అంబాల రాజు, కొలుగూరి నరేష్, రచ్చ రవి కృష్ణ, పెద్ది సంతోష్, జీడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల గంజ్ నందు ఉచిత వేసవి శిక్షణ శిబిరం ...




**-నేడోక ప్రకటనలో వెల్లడించిన పాఠశాల ప్రిన్సిపాల్ కట్కోజు ప్రభాకర్....**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 14 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల గంజ్ నందు ఉచిత వేసవి శిక్షణ శిబిరం ఈనెల 15 2025 గురువారం రోజు నుండి 31 శనివారం రోజు వరకు పాఠశాల 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు శిక్షణా తరగతులు ఉంటాయని ఇట్టి అవకాశాన్ని ఉపయోగించు కోవాలని పాఠశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవి సెలవులలో పిల్లలు ఆటలకు అలవాటు పడి ఎండలో తిరగడం వంటి పనులు చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత వేసవి శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇది అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు ఉ పయోగించుకొని తమ పిల్లలను ఈ శిబిరానికి పంపించాలని కోరారు. ఈ శిబిరంలో ముఖ్యంగా ధ్యానం , యోగాసనాలు , ఇండోర్ (గేమ్స్) ఆటలు చిత్రకళలు (ఆర్ట్) , కళల నైపుణ్యం (క్రాఫ్ట్) మరియు నీతి కథలు , చందమామ కథలు వంటివినిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ తెలిపారు.

## వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి




**కొడిమ్యాల:మే 14 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**
వర్కింగ్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల మంజూరి కొరకు కొడిమ్యాల మడలం టీయూడబ్ల్యూజే 143 యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం రోజున చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే వర్కింగ్ జర్నలిస్టుల కనీస అవసరాలు నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ బుర్ర రమేష్,పైడిపల్లి సతీష్ రావు,కంచర్ల నాగార్జున,కొల్లూరి రవీందర్, బి,నరేశ్ లు పాల్గొన్నారు.

## ప్రతిభ పురస్కార్ అవార్డులు అందజేసిన మెదక్



**-ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**
**-చిన్న శంకరం పేట...**
**మే 14 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
మెదక్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రతిభా పురస్కార్ అవార్డు కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజులు హాజరయ్యారు, అనంతరం ఉ త్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారు సన్మానించారు, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ప్రతిభా పురస్కారం అందు చేశారు చిన్న శంకరంపేట మండలంలోని తెలంగాణ మోడల్ పాఠశాలకు సంబంధించిన పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించిన కావేరి, వైష్ణవి, సాయి తేజ, విష్ణువర్ధన్ ల కు ప్రతిభ పురస్కారంలో అందజేసి సన్మానించారు అదేవిధంగా ఇదే పాఠశాలలో ఇంటర్మీడియట్ లో ఉ త్తమ ఫలితాలు సాధించిన విక్రమ్ సృజనలను, శాలువా మెమెంటో లతో సన్మానించారు ఉత్తమ ఫలితాలు సాధించినందుకు పాఠశాల ప్రిన్సిపల్ వాణి కుమారీ లను కలెక్టర్ రాహుల్ రాజ్, ఎంపీ రఘునందన్ రావు శాలువా మేమేంటో తో సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల ఆసక్తి ఆలోచనలకు అనుగుణంగా వారు ఎన్నుకున్న రంగంలో విద్యను అభ్యసించేలా జీవన ప్రగతిని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టి వారిలో స్ఫూర్తిని నింపేందుకే ప్రతిభా పురస్కారాలు అందించడం జరుగుతుందని వారన్నారు, 2025 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే మెదక్ జిల్లా 12వ స్థానం నిలవడం ఎంతో గర్వకారణమని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు మెదక్ జిల్లాలోని 82 పాఠశాలలు 100% ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను అగ్ర భాగనా నిలబెట్టారని వివరించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో పాటు జిల్లా వైద్యాధికారి రాధాకిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, అకాడమిక్ మనీ టైం అధికారి సుదర్శన మూర్తి, ఎంఈఓ పుష్పవేణి, తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**కొడిమ్యాల: మే 14 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**
కొడిమ్యాల మండలం గౌరాపూర్ గ్రామానికి చెందిన ఆశా వర్కర్ గుండు కనకమ్మ-దేవయ్యల కుమారుడు అరవింద్ వివాహం పూడూర్ లోని ప్రైవేట్ పంక్షన్ హాల్లో జరుగగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వాంచారు.

## రామప్ప ఆలయానికి చేరుకున్న ప్రపంచ సుందరిమణులు



**-అపూర్వ ఘన స్వాగతం...**
**-గుస్సాడీ నృత్య ప్రదర్శనలతో కళాకారుల స్వాగతం...**

**ములుగు మే 14 మనవార్త**

ములుగు జిల్లా రామ పాలయానికి ప్రపంచ సుందరిమణులు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర,ఎస్పీ శబరిష,జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ప్రపంచ సుందరి మహిళలకు ఘన స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్య ప్రదర్శన ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోకి చేరుకున్న సుందరిమణులు ఎవరికి వారే స్వయంగా కాళ్లు కడుక్కొని పూజలు చేసేందుకు ఆలయంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పురాతన ఆలయం రామప్ప ఆలయాన్ని తిలకించి మంత్రముగ్ధులయ్యారు. ఆలయ తీరుతన్నులను తనివి తీర తిలకించి ఫిదా అయ్యారు.

## తమ భూములను సర్వే చేయొద్దని అడ్డుకున్న గిరిజనులు



**-భారీ పోలీసు బందోబస్తు మధ్య సర్వే ...**
**-కేసు కోర్టులో ఉండగా ఎలా సర్వే చేస్తారని రైతుల ఆగ్రహం ...**
**-రైతుల భూములు లాక్కోవాలని చూస్తే సహించేది లేదు ...**
**-చిన్న శంకరంపేట...**

**మే 14 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

రైతుల భూములను లాక్కోవాలని చూస్తే చూస్తూ ఊరుకోపోమని, వివాదంలో ఉన్న భూములను సర్వే చేసేందుకు వచ్చిన అధికారులను గిరిజన రైతులు అడ్డుకున్నారు సర్వే చేయకూడదంటూ ఒక్కసారిగా రైతులు రావడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్న సంఘటన చిన్న శంకరంపేట మండలం కామారం తండాలో చోటుచేసుకుంది భారీ పోలీసు బందోబస్తు మధ్యన సర్వే చేసేందుకు వచ్చిన సర్వే అధికారులపై గిరిజన రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు, కామారం తండాకు చెందిన హరినాయక్ సక్రు నాయక్ రాములు నాయక్ తదితర గిరిజన కుటుంబాలకు చెందిన భూమిని సర్వే చేసేందుకు వచ్చిన జిల్లా సర్వేయర్ తో పాటు మండల సర్వేయర్ గంగ భవాని లను రైతుల అడ్డుకున్నారు, సర్వే నిర్వహిస్తున్నతమ భూములను సర్వే చేయొద్దని అడ్డుకున్న గిరిజనులు క్రమంలో డిజిటల్ సర్వే మిషన్ను లాక్కొని ఎందుకు సర్వే చేస్తున్నారని అధికారులను వారు ప్రశ్నించడంతో పోలీసులు వారిని అడ్డుకొని సందయించే ప్రయత్నం చేశారు దీనితో తండాలో కొద్ది సేపు పోలీసులు రైతుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది తమ భూములను కాపాడుకునేందుకు ఎంతటి పోరాడానికైనా సిద్ధమని అధికారులను హెచ్చరించారు, తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తమ భూములను ఎలా సర్వే నిర్వహిస్తారని వారు అధికారులను ప్రశ్నించారు,చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ తూప్రాన్ సిఐ కృష్ణ పెద్ద సంఖ్యలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు, తమ భూములను తమకు తెలువకుండానే ఓ రియాల్టర్ తప్పుడు పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఈ వివాదం కోర్టులో కేసు నడుస్తుండగా సర్వే అధికారులు తమ భూముల్లోకి ఎలా వస్తారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు పట్టాదారుని అని చెప్పుకునే వ్యక్తి సర్వే వద్దకు ఎందుకు రాలేదని ప్రశ్నించారూ, జిల్లా సర్వే మాట్లాడుతూ కోర్టులో కేసు ఉన్నప్పటికీ పట్టా దరఖాస్తు చేయడంతోనే తాము సర్వే చేసేందుకు వచ్చామన్నారు గతంలో సర్వేను అడ్డుకోవడంతోనే పోలీస్ బందోబస్తు కోరడం జరిగిందన్నారు గతంలో నోటీసులు ఇచ్చి సర్వేకు వచ్చిన రైతులు సహకరించలేదని, నోటీసులు పంపిన వారు తీసుకోలేదు అన్నారు తాము సర్వే చేయడం వరకేనని భూమి కబ్జాను తాము ఇప్పించలేమన్నారు కోర్టు నిర్ణయం ఎలా ఉంటే వారికే భూమి దక్కుతుందని ఆయన తెలిపారు

## మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ కు స్వాగతం పలికిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**హనుమకొండ మే14(మనవార్త ప్రతినిది):**వరంగల్ పర్యటనలో భాగంగా వేయిస్తంభాల ఆలయానికి చేరుకున్న మిస్‌వరల్డ్ పోటీదారులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం 22 మందితో కూడిన సుందరీమణుల బృందం నగరంలోని వేయిస్తంభాల ఆలయ నిర్మాణం, శిల్ప వైభవాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసు అపహరణ..

**జమ్మికుంట, మే 14( మన వార్త ప్రతినిధి):**

వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసు చోరికి గురైందని వృద్ధురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రవి తెలిపారు. సీఐ వివరాల ప్రకారం జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లి లో ఇంజమూరి వెంకటలక్ష్మి (85) అనే వృద్ధురాలు బుదవారం ఉదయం 5:30 గంటలకు నిద్ర లేచి ఆరు బయటకు వచ్చిన సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి తన దగ్గరకు వచ్చి తాత ఉన్నాడా అని పలకరించి మెడలో ఉన్న తులం బంగారు గొలుసు (గోపి తాడు) మెడ పైనుండి లాక్కొని పరారయ్యాడని, దాని విలువ సుమారు రూ. 35000 వరకు ఉంటుందని వృద్ధురాలి కుమారుడు ఇంజమూరి వెంకట సత్యనారాయణ స్వామి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నితిన్ తమ్ముడు మూవీ

## జులై 24న రిలీజ్ చేయాలని ప్లాన్...!




యంగ్ హీరో నితిన్ నటించిన తమ్ముడు మూవీ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీలో ఇప్పటికే వచ్చిన టీజర్ ఆకట్టుకుంది. అలాగే రిలీజ్ డేట్ ను కూడా వెరైటీగా అనౌన్స్ చేశారు. జులై 4న రిలీజ్ చేస్తామని ప్రకటించారు వేణు శ్రీరామ్ పుట్టినరోజు నాడు ప్రకటించారు. అన్నీ రెడీ చేసుకుంటున్న టైమ్ లో విజయ్ దేవరకొండ నటించిన కింగ్ డమ్ మూవీ మే 30 నుంచి జులై 4కు వాయిదా పడింది. దీంతో నితిన్ తమ్ముడు సినిమాను వాయిదా వేయాలని చూస్తున్నట్టు తెలుస్తోంది.ఎందుకంటే సోలోగా వస్తేనే బెటర్ అనే ఆలోచనలో ఉన్నారు. అందుకే తప్పనిసరి పరిస్థితుల్లో జులై 24న రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారంట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. కింగ్ డమ్ మూవీ టీమ్ రిక్వెస్ట్ తో తమ్ముడు సినిమాను వాయిదా వేసుకన్నట్టు సమాచారం వస్తోంది.జులై సినిమాలో పెద్ద సినిమాలు ఏవీ లేవు .ఆగస్టు 14న వార్-2 ఉంది. కాబట్టి ఆ లోపు తమ్ముడు సినిమాకు రెవెన్యూ పరంగా కలిసొచ్చే ఛాన్స్ ఉందని భావిస్తున్నారు. ఎలాగూ హైప్ ఉంది కాబట్టి దాన్ని కరెక్ట్ గా వాడుకుంటే బెటర్ అన్నది తమ్ముడు మూవీ యూనిట్ ఆలోచనగా తెలుస్తోంది.

## భారత్ పూర్తిగా యంగ్ ఇండియాతో బరిలోకి...




2023-ఇప్పుడు 2025-27 టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ పై దృష్టి పెట్టనుంది. జూన్ 20 నుంచి ఇంగ్లాండ్ లో జరగబోయే 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ తో భారత్ 2025-27 టెస్ట్ ఛాంపియన్ షిప్ సైకిల్ ను ప్రారంభిస్తుంది. రానున్న రెండు సంవత్సరాలకు భారత టెస్ట్ షెడ్యూల్ వచ్చేసింది. ఇందులో భాగంగా మొత్తం 18 టెస్టులు ఆడనుంది.సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా, వెస్టిండీస్ జట్లపై భారత్ సొంతగడ్డపై టెస్ట్ సిరీస్ ఆడనుంది. అదే విధంగా ఇంగ్లాండ్, న్యూజిలాండ్, శ్రీలంకతో విదేశాల్లో టెస్ట్ సిరీస్ లు జరగనున్నాయి. మొదటగా 2025 లో ఇంగ్లాండ్ తో 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ జరగనుంది. ఈ సిరీస్ ఇంగ్లాండ్ లో జరగనుంది. వెస్టిండీస్ తో అక్టోబర్ లో.. ఆ తర్వాత నవంబర్ లో సౌతాఫ్రికాతో సొంతగడ్డపై సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత 8 నెలల పాటు భారత్ కు టెస్ట్ మ్యాచ్ లు లేవు.2026 ఆగస్ట్ లో శ్రీలంకలో రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్.. 2026 నవంబర్ లో న్యూజిలాండ్ తో వారి గడ్డపైనే రెండు టెస్ట్ మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. 2027 ప్రారంభంలో ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ భారత్ వేదికగా జరగనుంది. 2025-27 టెస్ట్ ఛాంపియన్ షిప్ లో భారత్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండానే ఆడబోతుంది. ఇటీవలే వీరిద్దరూ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించారు. దీంతో భారత్ పూర్తిగా యంగ్ ఇండియాతో బరిలోకి దిగబోతుంది.